ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కరీంనగర్

జిల్లా వార్తలు

5

ఆదివారం 24 మార్చి 2024

రంజాన్ వేళలు
ఇఫ్తార్ 6:26 ఆదివారం
సహర్ 4:47 సోమవారం

ఎస్సెస్సీ పరీక్షలకు 35 మంది గైర్హాజరు

కరీంనగర్ టౌన్, మార్చి 23: ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం నిర్వహించిన గణిత శాస్త్రం పరీక్షకు 35 మంది గైర్హాజరయ్యారు. 12,565 మంది రెగ్యులర్‌గా పరీక్షలు రాయాల్సి ఉండగా 14 మంది గైర్హాజరయ్యారు. 12,551 మంది పరీక్షలు రాశారని జిల్లా విద్యాధికారి సీహెచ్‌వీఎస్ జనార్దన్ రావు అన్నారు. జిల్లాలోని 77 పరీక్షా కేంద్రాల్లో 33 కేంద్రాలను తనిఖీ చేశామన్నారు.

పడమటి సంధ్యారాగం

సాయం సమయం.. సూర్యుడు తన ప్రయాణానికి స్వస్తి చెప్పి పడమటి దిక్కుకు చేరుతున్నాడు. పక్షులు తమ గూటికి చేరుకునేందుకు సిద్ధమవుతున్నాయి. సాయంత్రం వేళ చేపలు పట్టేందుకు వచ్చిన ఓ మత్స్యకార్మికుడి కుమారుడు సరదాగా తెప్పపై ఆటలు ఆడుతున్నాడు.. ఈ సుందర దృశ్యాలన్నీ దిగువ మానేరు రిజర్వాయర్‌లో కనిపించాయి.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, కరీంనగర్



● ఈరోజుకు సెలవు..



● గూటికి చేరుదాం..



● ఆట విడుపు

పోషణ పక్షోత్సవాల్లో జిల్లాకు మొదటి స్థానం



చిన్నారికి అన్న ప్రాసన చేస్తున్న కలెక్టర్

కరీంనగర్ టౌన్, మార్చి 23: పోషణ పక్షోత్సవాల నిర్వహణలో జిల్లాకు మొదటి స్థానం దక్కింది. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాలు శనివారంతో ముగిశాయి. నగరంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణి స్త్రీలకు సీమంతాలు, పిల్లలకుఅన్నప్రసాన, వంటల పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు కృషి చేసిన జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, ఐసీడీఎస్ పోషన్ అభియాన్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

● **రైతులకు నష్ట పరిహారం అందజేసేందుకు కృషి**

గన్నేరువరం: ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందజేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం మండలంలోని పారువెల్ల, ఖాసింపేట గ్రామాల్లో దెబ్బ తిన్న పొద్దుతిరుగుడు, మొక్కజొన్న పంటలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పారువెల్లలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటను పరిశీలించి రైతులో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో శంకర్, ఏవో కిరణ్మయి పాల్గొన్నారు.

ఖైదీలకు చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె వెంకటేష్

కరీంనగర్ క్రైం, మార్చి 23 : జిల్లా జైలును శనివారం సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె వెంకటేష్ ఖైదీలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల యోగక్షేమాలను, వారికి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలసుకున్నారు. ప్రైవేట్ న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమతలేని వారు కోరితే న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. జైలు ఆవరణలోని క్యాంటీన్, లైబ్రరీ, పరిశ్రమల విభాగం, ములాఖత్, ఫోన్ సౌకర్యాలను పరిశీలించారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై, జైలు అధికారులు, సిబ్బంది పని తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ కె శ్రీనివాస్, జైలర్లు పి శ్రీనివాస్, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ రమేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తనుకు మహేష్ పాల్గొన్నారు.

ఎవరి ధీమా వారిదే..

- పూర్వవైభవానికి బీఆర్‌ఎస్ ప్రయత్నాలు
- గెలుపు సాధిస్తామంటున్న బీజేపీ
- ఆధిపత్యం చాటుతామంటున్న కాంగ్రెస్



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. అన్ని రాజకీయ పార్టీలు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. విజయంపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.భారత రాష్ట్ర సమితి తన సెంటిమెంట్ జిల్లాలో మళ్లీ పట్టుసాధించాలని ప్రయత్నాలు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కొంత అసంతృప్తినే మిగిల్చినా పార్లమెంట్ ఎన్నికల విజయంపై ఆ పార్టీ ఆశలు పెట్టుకున్నది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ స్థానాన్ని బీజేపీ దక్కించుకోగా పోగొట్టుకున్నచోటే వెతుక్కోవాలన్న పట్టుదలతో బీఆర్‌ఎస్ కొత్త వ్యూహాలను రూపొందిస్తున్నది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపికలోనే ఎటూతేల్చుకోలేక పోతున్న పరిస్థితిలో ఉంది. సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌నే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించింది.

● **కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక తర్వాత సమీకరణాలు మారే అవకాశం**

అధికార పార్టీగా కాంగ్రెస్, సిట్టింగ్ ఎంపీ ఉన్న పార్టీగా బీజేపీ రెండూ ఇక్కడ గెలుపుపై ధీమాతో ఉండగా వారికి దీటైన పోటీ ఇచ్చి ముక్కోణపు పోటీలో విజయం సాధిస్తామని బీఆర్‌ఎస్ భావిస్తున్నది. ఇప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తేలక పోవడంతో ఆ పార్టీలో కొంత గందరగోళం ఉన్నా వచ్చే అభ్యర్థిని బట్టి రాజకీయ సమీకరణాలు కొంత మారే అవకాశాలుంటాయి. వాటిని అనుసరించి వ్యూహాలు మార్చుకోవలసి ఉంటుందని రాజకీయపార్టీలు ఆలోచిస్తున్నాం

● **వివిధ అంశాలపై ప్రజల్లోకి..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ ప్రణాళిక రూపొందించుకున్నట్లు సమాచారం. తమ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.. వినోద్‌కుమార్ అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు నిర్వహించి వారిలో ఉన్న అసంతృప్తులను అనైక్యతలను తొలగించే ప్రయత్నాలు చేశారు. నియోజకవర్గ పరిధిలో సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీ రామారావు, కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజూరాబాద్‌లో పాడికౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. మిగతా నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచినా మొత్తంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ కంటే ఐదు వేల ఓట్ల పైచిలుకు ఆధిక్యంతోనే ఉండడంతో అధికారపార్టీతో గట్టిపోటి ఇవ్వవచ్చని ఆ పార్టీ భావిస్తున్నది.

● **సానుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు..**

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ గ్రామీణ ప్రాంతాల్లో సైతం తమకు సానుకూల వాతావరణాన్ని కల్పించిందని, ఈ పరిస్థితులు తమకు ఓట్లు సాధించి పెడతాయని బీజేపీ భావిస్తున్నది. సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఇప్పటికే రెండు విడతలుగా ప్రజాహిత యాత్రను నిర్వహించి పలు గ్రామాల్లో ప్రజలను కలిసి ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను, జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. మళ్లీ గెలిపిస్తే చేసే అభివృద్ధి పనుల గురించి కూడా వివరిస్తూ తన యాత్రను నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 2019 ఎన్నికల కంటే బీజేపీకి రెట్టింపు ఓట్లు రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతమైందని ఈసారి కూడా తాము విజయం సాధిస్తామని ఆ పార్టీ నేతలు విశ్వసిస్తున్నారు.

రేపు హోలీ..

● **నేడు కామదహనం**



అమ్మకానికి సిద్దంగా ఉన్న రంగులు

కరీంనగర్ కల్చరల్, మార్చి 23: చిన్నాపెద్దా సరదాగా, సంతోషంగా జరుపుకునే పండగ హోలీ. వారం రోజుల ముందునుంచే పిల్లలు జాజిరి ఆటలు, కోలల మోతలతో జానపద పాటలతో ఇంటింటికీ తిరిగారు. రంగుల అమ్మకాలతో మార్కెట్‌లో కొత్త కళ సంతరించుకుంది. కలర్లు, వాటర్‌గన్స్, చక్కెర బిళ్లల దండలు, మాస్కుల విక్రయాలు సాగుతున్నాయి. హోలీ ప్రాశస్త్యం శివపురాణంలో కామదహనం పేరుతో ఉంది. తారకాసుర సంహారం కోసం దేవతల కోరిక మేరకు మన్మథుడు శివుడి తపస్సును భగ్నం చేసి త్రినేత్రాగ్నికి బలవుతాడు. రతీదేవి కోరిన మేరకు శివుడి ద్వారా మన్మథుడు మళ్లీ బ్రతికిన సందర్భమే హోలీ పండగ. పిల్లలకు బాలారిష్టాలు, దిష్టి పోవాలంటూ హోలీకి ముందురోజు కుడుకలు, చక్కెరబిళ్లల మాలలు మెడలో వేసి వీధుల్లో మంటలు ఏర్పాటు చేసి దాని చుట్టూ తిప్పుతూ కామదహన ఘట్టాన్ని గుర్తుకు తెచ్చుకుంటారు. పాల్గుణ మాస పౌర్ణమి సందర్భంగా సోమవారం హోలీ, ఆదివారం కామదహనం జరుపుకోనున్నారు.



మార్కెట్లో విక్రయానికి సిద్దంగా ఉన్న వాటర్ గన్స్

● **మార్కెట్‌లో సందడి**

హోలీ సందర్భంగా శనివారం మార్కెట్‌లో రంగుల సందడి కన్పించింది. పలు షాపుల్లో రంగులు అమ్మకాలకు ఉంచగా పిల్లలు రంగులు పోసుకునే గన్‌లు ఆకర్షిస్తున్నాయి. ధరలు ఎక్కువైనా జనం ఉత్సాహంతో షాపుల్లో రం గుల కొనుగోలు చేస్తున్నారు. యువత ఉత్సాహంతో పలు చోట్ల వేదికల ఏర్పాటులో నిమగ్నమయ్యారు. మార్కెట్‌లో రంగులను కుప్పలుగా పోసి అమ్ముతున్నారు.


నెత్తురోడుతున్న రహదారులు

- అతివేగం, డ్రంకెన్‌డ్రైవ్‌తో ప్రమాదాలు
- ఏడాదిలో 653 ప్రమాదాలు, 202 మంది మృతి, మరో 612 మంది క్షతగాత్రులు

కరీంనగర్ క్రైం, మార్చి 23: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి క్షేమంగా ఇంటికి వస్తాడా.... రాడా అని ఎదురు చూసే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. కమిషనరేట్ పరిధిలో రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిండు ప్రాణాలు గాలిలో కలుస్తూనే ఉన్నాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం... అతివేగంగా వాహనాలు నడపడం, డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ శిక్షణ లేని వ్యక్తులు, మైనర్లు వాహనాలు నడపడం.. కారణాలేమైనా ప్రమాదాలలో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రహదారులు రక్తదారులుగా, మృత్యుమార్గాలుగా మారుతున్నాయి. బైపాస్‌రోడ్లు, కూడళ్లు, క్రాసింగ్‌లు, మూల మలుపుల వద్దనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. 2023లో జిల్లా వ్యాప్తంగా 653 ప్రమాదాలు జరగగా 202 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాల్లో మరో 612 మంది క్షతగాత్రులయ్యారు. ఇవి పోలీసు రికార్డులు మాత్రమే. పోలీసులకు ఫిర్యాదు చేయని ప్రమాదాల్లో మరో వందమంది వరకు గాయపడి ఉంటారని అంచనా.

● **రాజీవ్‌రహదారిపై 15 డేంజర్ జోన్లు**

జిల్లాలో గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ వరకు 31 కిలోమీటర్ల దూరం వరకు ఉన్న రాజీవ్‌రహదారి విస్తరించి ఉన్నది. ఈ 31 కిలోమీటర్ల దూరంలో 15 డేంజర్ జోన్లను పోలీసులు గతంలో గుర్తించారు. ప్రమాదకరమైన మూల మలుపులు, వివిధ గ్రామాల స్టేజీలను డేంజర్ జోన్లుగా గుర్తించారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నాలుగు వరుసలతో స్టేట్ హైవే-1గా రాజీవ్ రహదారిని నిర్మించినా మూలమలుపులు సరిచేయక పోవటంతో ప్రమాదకరంగా తయారయింది.



● **విచ్చలవిడిగా మద్యం సిట్టింగ్‌లు....**

జిల్లాలోని రాజీవ్‌రహదారితో పాటు ప్రధాన రహదారుల పొడువునా విచ్చల విడిగా దాబాలు, హోటళ్లో మద్యం సిట్టింగ్‌లు నడుస్తున్నాయి. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రేషన్‌షాపులకు రెట్టింపుగా బెల్ట్‌షాపులు, దాబాలు నడుస్తున్నాయి. ఈ దాబాల్లో వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు పలు సంఘటనల్లో పోలీసుల విచారణ సందర్భంలో స్పష్టమైంది. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నగరాలు, పట్టణాల్లో నిర్వహిస్తున్నారు తప్ప ప్రధాన రహదారులపై చేపట్టడం లేదు.

● **రోడ్లపై యథేచ్ఛగా వాహనాల నిలిపివేత**

రాజీవ్‌రహదారిపై లారీలు, ఇతర భారీ వాహనాలు రాత్రి సమయాల్లో రోడ్డుపై నిలిపివేసిన డ్రైవర్లు పార్కింగ్ లైట్స్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో రోడ్లపై, పక్కన పార్క్ చేసిన వాహనాలకు పార్కింగ్ లైట్లు వేసి ఉంచాలి. జాతీయ రహదారులపై దూర ప్రాంతాలకు ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్లకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాల్సి ఉండగా అటువంటి సౌకర్యాలు ఏవీ కనపడటం లేదు. దీంతో రోడ్డు పక్కన లేదా రోడ్డుపైనే భారీ వాహనాలు నిలిపిన డ్రైవర్లు అందులోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సమయంలో వెనుకవైపు నుంచి వచ్చిన వాహనాలు ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగతున్నాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు....

- సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు.
- వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.
- గాలి, వర్షం, రాత్రి సమయం తదితర కారణాలతో వాతావరణం అనుకూలంగా లేనప్పుడు వాహనం వేగాన్ని తగ్గించడం లేదా ప్రయాణం నిలిపివేయడం మంచిది.
- ప్రయాణం చేసే ముందుగా వాహనం కండిషన్‌ను తనిఖీ చేయాలి.
- ప్రయాణంలో ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్‌ను తప్పకుండా పాటించాలి.

ప్రమాదాలకు కారణాలు....

- వాహనదారుల అతివేగం
- రోడ్డుపై ఉన్న మూల మలుపులను గమనించక పోవడం.
- రాత్రి సమయాల్లో కనిపించని హెచ్చరికబోర్డులు.
- రోడ్డుపైననే వాహనాలు పార్క్ చేయడం.
- మద్యం మత్తులో, అతివేగంగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం.
- సామర్థ్యానికి మించి ప్రయాణీకులను రవాణా చేయడం.
- ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించకుండా ఓవర్‌టేక్ చేయడం.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40

ఎస్2 నోమ - మల్లాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,4.20,7.30,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాఖ్రూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
వర్షకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
శ్రీనివాస 70 - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ 70 - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
తిరుమల - సూర్యపేట
శ్రీనివాస - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
మనోజ్ 70 - దేవరకొండ
శ్రీనివాస 70 - చౌటుప్పల్
భద్రాద్రి 70 - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాఖ్రూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50,5.00,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15,7.40	సినిమాస్ - చందానగర్ 5.00,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 4.25,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.30,6.45,10.00
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	
ఎస్2 నోమ - మల్లాపూర్ 12.30,6.45,10.00	

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్

PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌల్లి, అట్రియమ్ - గచ్చిబౌల్లి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్

INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ

MIRAJ: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్

Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ

ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కోంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	రినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర క.మం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘనపూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాఖ్రూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	శివరంజని డీలక్స్ - జహీరాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,1.20,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05,7.35,10.45	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.25,4.35,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 6.45,10.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,7.40,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,10.40
గలేరియా - పంజాగుట్ట 10.00,2.50,7.05,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,1.20,7.25	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,4.30,7.40,10.45
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.35,10.55	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,7.50,11.00
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,7.45,10.50	

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm	సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm	సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 నోమ - మల్లాపూర్ 7.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	స్కై మాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm	

ఎస్2 - వరంగల్	శ్రీనివాస 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	జె.ఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట	గీతా - నిజామాబాద్	మురళీ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

కొండగట్టు ఆలయ ఈవో సస్పెన్షన్


పి వెంకటేష్

మల్యాల, మార్చి 23: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం ఈవో పి వెంకటేష్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు దేవాదాయ కమిషనర్ హన్మంతరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలో టెండర్ల సెక్షన్ అధికారి శ్రీనివాసచారి వ్యాపారుల తమ దుకాణాలు తదితర టెండర్లకు సంబంధించిన సుమారు రూ. 37.90 లక్షల మేర సొమ్ములను స్వాహా చేసినట్లు నెలరోజుల క్రితం తెలియడంతో అతన్ని సస్పెండ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2023-24 సంవత్సరానికి గాను మొదట రూ.37.90లక్షలు దేవస్థానం ఖాతాలో జమ కాకపోవడంతో అధికారులు చర్యలు తీసుకోగా మరోసారి రూ.14.49లక్షలు కూడా వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి మంగళవారం విచారణ జరిపారు. ఇందులో భాగంగానే గత రెండు రోజుల క్రితం ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్‌తో పాటు సస్పెండ్‌కు గురి అయిన శ్రీనివాసచారికి అడిషనల్ మెమోలు జారీ చేశారు. కాగా ఏడీసీ విచారణ నేపథ్యంలో శనివారం ఈవోపై సస్పెన్షన్ వేటు వేశారు. ఉద్యోగి సొమ్ముల వినియోగంపై ఈవో నిర్లక్ష్యం, అలసత్వంగా పేర్కొంటూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన స్థానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించారు. మిగితా బాధ్యులపై కూడా త్వరలోనే చర్యలు ఉండే అవకాశం ఉంది.

సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా చూడండి


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వేములవాడ/ధర్మారం/ధర్మపురి, మార్చి 23: పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడు హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సాగునీటి కొరత కారణంగా వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందజేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరారు. అదేవిధంగా, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఆది శ్రీనివాస్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌కు ఫోన్ చేసి సాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి స్థానిక పరిస్థితులను వివరిస్తూ రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకుఈ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. రైతుల సమస్యలను తెలియజేయగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

శాతవాహన వికల్ప ఓవరాల్ చాంపియన్‌గా 'అల్ఫోర్స్'



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన అల్ఫోర్స్ మహిళా కళాశాల విద్యార్థులు

కరీంనగర్‌రూరల్, మార్చి 23: శాతవాహన యూనవర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేనేజ్‌మెంట్ మీట్ అరోహణ-2024 ఓవరాల్ చాంపియన్ షిప్‌ను అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కైవసం చేసుకుంది. కళాశాల ఆవరణలో శనివారం కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అరోహణ-2024లో ఏడు అంశాలకు ఆరు అంశాలలో ప్రతిభ చాటి ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బి విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా కామదహనం

- రాజన్న సన్నిధిలో త్రిరాత్రి ఉత్సవాలు ప్రారంభం


కామదహనం నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ, మార్చి 23: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శనివారం రాత్రి కామదహనం ఘనంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ నేతృత్వంలో అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ పడమర స్వాగత ద్వారం వెలుపల పిడకలను పేర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కామదహనం చేశారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజన్న సన్నిధిలో శివకల్యాణోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించే త్రిరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయ అద్దాల మంటపంలో పార్వతీ రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీ అనంతపద్మనాభస్వామివారి వారల డోలోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ఊయలల్లో ఉంచి డోలోత్సవం నిర్వహించడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శని త్రయోదశి పూజలు

వేములవాడ, మార్చి 23: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి అనుబంధ ఆలయమైన స్వామి దేవాలయ ప్రాంగణంలోని నవగ్రహ ఆలయంలో శని త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం త్రయోదశి కలిసి రావడంతో భక్తులు నవగ్రహ మంటపంలోని శనీశ్వరుడిని తైలంతో అభిషేకించడంతో పాటు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు.

అంజన్న సొమ్ములపై అలుసు

- కొండగట్టులో టెండర్ల సొమ్ముల దుర్వినియోగం
- నెల రోజుల క్రితం బయటపడ్డ రూ.37.90లక్షలు
- ఈవో సస్పెన్షన్- పలువురుకి మెమోల జారీ



మల్యాల, మార్చి 23: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో అక్రమాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు అధికారుల వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవలే ఆలయంలో టెండర్ల సెక్షన్ అధికారి శ్రీనివాసచారి వ్యాపారుల తమ దుకాణాలు తదితర టెండర్లకు సంబంధించిన సొమ్ములను స్వాహా చేసినట్లు తెలియడంతో అతన్ని సస్పెండ్ చేయగా తాజాగా శనివారం ఈవో వెంకటేష్ కూడా సస్పెన్షన్‌కు గురయ్యారు. 2023-24 సంవత్సరానికిగానూ మొదట రూ. 37.90 లక్షలు దేవస్థానం ఖాతాలో జమ కాకపోవడంతో అధికారులు శ్రీనివాసాచారిపై చర్యలు తీసుకోగా మరోసారి రూ.14.49 లక్షలు కూడా వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి విచారణ జరిపారు. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్‌తో పాటు సస్పెండ్‌కు గురి అయిన శ్రీనివాసచారికి అడిషనల్ మెమోలు జారీ చేశారు. ఏడీసీ విచారణతో ఈవో నిర్లక్ష్యం బయటపడడంతో అతడినీ సస్పెండ్ చేశారు. త్వరలోనే మిగితా బాధ్యులందరీపై దేవాదాయశాఖ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

● ఆడిట్ అభ్యంతరాలపైనా నిర్లక్ష్యం..

కొండగట్టులో అక్రమాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకునే వారే లేక పోవడంతో లక్షల్లో అంజన్న సొమ్ములు దుర్వినియోగానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. పది సంవత్సరాలుగా అడిట్ అధికారులు ఇచ్చే నివేదికలపై చర్యలు ఉండడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2007-18 కాలంలో దాదాపు రూ.14 కోట్లకు సంబంధించి ఆడిట్ అధికారులు పలు అభ్యంతరాలు తెలుపగా రెండు కోట్ల వరకు అవకతవకలు జరిగినట్లు అందులో దాదాపు రూ.13లక్షలు అప్పటి అధికారులు చెల్లించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆడిట్ అధికారులు ప్రతి ఏటా అభ్యంతరాలు తెలుపడం, వాటిని పట్టించుకోకపోవడంతోనే అక్రమాలు కొనసాగుతన్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

● రిజిష్టర్లను తీసుకెళ్లిన ఏడీసీ..

కొండగట్టులో ఇటీవల జరిగిన రూ.37.90లక్షల దుర్వినియోగంపై విచారణకు వచ్చిన దేవాదాయ శాఖ ఏడీసీ జ్యోతి మరింత లోతైన విచారణ కోసం 2018 నుంచి గల వివిధ ముఖ్యమైన రిజిష్టర్లు, క్యాష్‌బుక్, డీసీబీ, ఆడిట్ అధికారులు ఇచ్చిన నివేదికలు తీసుకెళ్లగా అక్కడ విచారణ జరుపుతుండడంతో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దేవస్థానం అధికారుల్లో వణుకు మొదలైంది. అయితే పలు బ్యాంక్ స్టేట్‌మెంట్లు పంపించాలని కోరగా ఇప్పటి వరకు అధికారులు పంపినట్లు సమాచారం.

ప్రస్తుతం రూ.52.39 లక్షల దుర్వినియోగ వ్యవహారంలో ఈవో సస్పెండ్‌కు గురి కాగ మిగితా అధికారులపై త్వరలోనే చర్యలకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో 2018-19 సంవత్సరానికిగాను మరో రూ.17.61 లక్షలు కూడా బ్యాంక్ ఖాతాలో జమ చేయనట్లు చర్చించుకుంటున్నారు. అయితే బ్యాంక్ ఖాతాల వివరాలు పరిశీలించకుండా జమ చేయనట్లు పేర్కొనడం సరికాదని ఈ సందర్భంగా అధికారులు కొట్టి పారేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు పదేళ్ల కాలంగా ఇక్కడి ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక అధికారి నేతృత్వంలో విచారణ జరపాలనే డిమాండ్లు వెల్లువెతుతున్నాయి.

ముగిసిన టాస్క్ శిక్షణ

గణేశ్‌నగర్, మార్చి 23: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) వారి సహకారంతో డెటాబేస్, ఎస్‌క్యుఎల్ పైన ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీలక్ష్మి తెలిపారు. టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ శోభారాణి, ట్రైనర్ బి స్వప్న పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 23: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిశలో ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్న జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా పైడిపల్లిలో ఈ నెల 8 నుంచి 10వరకు జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు బి సాయికృష్ణ, ఎం చంద్రదీప్, ఎం చంటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బాసరవేని లక్ష్మణ్ తెలిపారు. క్రీడాకారులను డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసర్ల ఆనంద్‌కుమార్, రమణరావు, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎస్ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేశ్ అభినందించారు.

భజన పోటీల్లో ప్రథమ బహుమతి

చొప్పదండి, మార్చి 23: శంకరపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి భజన పోటీల్లో చొప్పదండికి చెందిన శ్రీ హనుమాన్ భజన మండలికి ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 32 భజన బృందాలు పోటీలో పాల్గొనగా శ్రీహనుమాన్ భజన మండలి సభ్యులు ప్రథమ స్థానంలో నిలిచి రూ.10,000ల నగదు బహుమతిని అందుకున్నారు. చొప్పదండికి చెందిన చీకట్ల లచ్చయ్య ఉత్తమ గాయకుడిగా ఎంపికై రూ.1,016 నగదు బహుమతి అందుకున్నారు. పోటీల్లో చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, పిట్టల రఘుమోహన్, దండే కొమురయ్య పాల్గొన్నారు.

బాలికలపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

- ఒక్కో కేసులో రూ. 5వేల చొప్పున జరిమానా - బాధితులకు మూడు లక్షల చొప్పున పరిహారం

జగిత్యాల, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ముగ్గురు బాలికలపై అత్యాచారం చేసిన నిందితుడికి ఒక్కో కేసులో 20 ఏళ్ల చొప్పున జైలు శిక్షతో పాటు ఒక్కో కేసులో రూ. 5 వేల చొప్పున జరిమానాతో పాటు ఒక్కో బాధితురాలికి రూ. మూడు లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని జగిత్యాల కోర్టు న్యాయాధికారి నీలిమ శనివారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ అనే వ్యక్తి గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. నిత్యావసర సరుకుల కోసం దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్‌గా చేసుకుని ట్రాప్ చేయడం ప్రవృత్తిగా మార్చుకున్నాడు. బాలికలకు మాయమాటలు చెబుతూ తన ఫోన్ ఇస్తూ గేమ్స్ అడుకునేలా చేసేవాడు. అనంతరం ఫోన్‌లో ఉన్న అశ్లీల వీడియోలను, చిత్రాలను చూపిస్తూ లైంగిక దాడికి పాల్పడేవాడు. బెదిరింపులకు పాల్పడుతూ బైక్‌పై ఎక్కించుకుని రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. భయ భ్రాంతులకు గురి చేసి విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడేవాడు. ఇలా ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడినట్లు, వికృత చేష్టలను గమనించిన ఓవ్యక్తి జరిగిన విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించాడు.

దీంతో బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన గొల్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్సై శ్రీధర్ రెడ్డి విడివిడిగా కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ప్రకాష్, సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాల త్రిపుర సుందరి కేసు వాదించగా కోర్టు డ్యూటి అధికారులు సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశ పెట్టారు. విచారణ చేపట్టిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో మూడు కేసులకు విడివిడిగా తీర్పు వెలువరించారు. ముద్దాయికి ఒక్కో కేసులో 20 సంవత్సరాల చొప్పున జైలు శిక్షతో పాటు ఒక్కో కేసులో ఐదు వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. బాధిత బాలికలు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని శనివారం తీర్పు ఇచ్చారు.

ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్ష

భగత్‌నగర్, మార్చి 23: కరీంనగర్ జోన్ పరిధిలోని రీజినల్ మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి వినోద్‌కుమార్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్‌లలో లాభనష్టాలు, రానున్న నూతన ఆర్థిక సంవత్సరంలో లాభాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా బస్‌స్టేషన్‌లలో పరిశుభ్రమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. మేడారం జాతరకు తగినన్ని బస్సులు నడిపించి విజయవంతం చేసినందుకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్లు డిసాలమన్, వెంకన్న, జె శ్రీలత, జానీరెడ్డి, డిప్యూటి రీజినల్ మేనేజర్ కె సత్యనారాయణ, ఎస్ భూపతిరెడ్డి, ఎ విలాస్‌రెడ్డి, సుగుణాకర్, కె యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల దిగ్బంధానికి వ్యూహరచన

- గడ్చిరోలిలో మూడు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల సమావేశం
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ వ్యూహం


మూడు సరిహద్దు రాష్ట్రాల సమావేశానికి హాజరైన పోలీస్ ఉన్నతాధికారులు

గోదావరిఖని, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మూడు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం ఏకముఖంగా మావోయిస్టులను కట్టడి చేయడం, వాళ్ల కదలికలను నియంత్రించడం, పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడం లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నారు. శనివారం గడ్చిరోలి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. గడ్చిరోలి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ అంకిత్ గోయల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్(ఐజీ) ఎం శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై చర్చించారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా పెంచాలని, సంబంధిత సమాచారాన్ని మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత పోలీసులు పరస్పరం చేరవేసుకోవాలని నిర్ణయించారు. తద్వారా మావోయిస్టులను కట్టడి చేయడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశం, నిష్క్రమణ మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీ తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌బీడబ్ల్యూ వారెంట్ల విషయంలో, నేరాల కట్టడి, కేసుల విషయంలో కూడా ఒకరికొకరు సహకరించుకోవాలని చర్చించారు. ఈ సమావేశంలో పోలీస్ ఉన్నతాధికారులు సీఆర్‌పీఎఫ్ డీఐజీ(ఆపరేషన్) జగదీష్ ఎన్ మీన, గడ్చిరోలి ఎస్పీ నిలోత్పల్, ఐపీఎస్ అధికారులు నిఖిల్ పింగ్లే, ఎస్పీ గోండియా, కిరణ్ కరే, ఎస్పీ భూపాలపల్లి కిరణ్‌ఖారే, ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్‌కుమార్, డీసీపీ(మంచిర్యాల) అశోక్‌కుమార్, ఏడీఎస్పీ గడ్చిరోలి(అడ్మిన్) కుమార్ చింత, అదనపు ఎస్పీ(ఆపరేషన్) యతీష్‌దేశ్‌ముఖ్, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

గన్నేరువరం, మార్చి 23: మండలంలోని ఖాసింపేట గ్రామశివారు నుంచి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. రెవెన్యూ అధికారులతో కలిసి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తాండ్ర నరేష్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

జమ్మికుంట రూరల్, మార్చి 23: జమ్మికుంట పట్టణంలోని రిలియన్స్ పెట్రోల్ పంపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు శనివారం గాయాలపాలయ్యారు. ఎంగేటి సంపత్ అనే యువకుడు తన స్నేహితుడు ఎం శరత్‌తో కలిసి ద్విచక్రవాహనంపై జమ్మికుంట వైపు వస్తున్నారు. అదే సమయంలో తనుగుల గ్రామానికి చెందిన తిరుపతి అటువైపుగా ద్విచక్రవాహనంపై వచ్చాడు. రిలియన్స్ పెట్రోల్ పంపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సంపత్, శరత్‌లకు గాయాలయ్యాయి. తిరుపతి అనే వ్యక్తి అజాగ్రత్తగా నడిపి తమ కుమారుడి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడని బాధితుడి తండ్రి మదనయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో తిరుపతిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల క్రైం, మార్చి 24: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లాలో వారం రోజులుగా పలువురు సైబర్ నేరస్థుల వలలో చిక్కి రూ. 5.03లక్షలు మోసపోయారని ఎస్పీ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. వేములవాడ పట్టణంలో స్టాక్ మార్కెట్ పేరుతో ఓ బాధితుడికి ట్రేడింగ్ యాప్‌లో ఇన్వెస్ట్ చేయాలని చెప్పగా వెంటనే రూ. 2.77లక్షలు పంపి మోసపోయాడన్నారు. ఇదే విధంగా సిరిసిల్ల పట్టణంలో ఓ బాధితుడు సోషల్‌మీడియాలో పెన్సిల్ ప్యాకింగ్‌లో పార్ట్‌టైం జాబ్ ఆడ్‌చూసి వెంటనే నమ్మి రూ. 15వేలు పంపి మోసపోయాడన్నారు. మరో వైపు సిరిసిల్లలో ఓ బాధితుడికి క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని గుర్తుతెలియని వ్యక్తి నుంచి కాల్ చేసి చెప్పగా ఓటీపీ షేర్ చేయడంతో సైబర్ నేరగాళ్లు ఖాతా నుంచి రూ. 1.70లక్షలు కొల్లగొట్టారని ఆయన తెలిపారు. ఇల్లంతకుంట మండల పరిధిలో ఓ బాధితుడు పార్ట్‌టైం జాబ్ కోసం వెతుకుతుండగా వాట్సాప్‌కు మెసెజ్ రావడంతో స్పందించి టాస్క్ పేరుతో కొంత పెట్టుబడి పెట్టాలని చెప్పగా వెంటనే 41వేల రూపాయలు పంపి మోసపోయాడన్నారు. సైబర్ నేరగాళ్ల ఆశ, భయం అనే రెండు అంశాల మీద అమాయక ప్రజలు మోసపోతున్నారన్నారు. ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే హెల్ప్‌లైన్ 1930కి, డయల్ 100కు కాల్‌చేసి తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఆల్‌ఇండియా పోలీస్‌మీట్‌లో కరీంనగర్‌కు కాంస్య పతకం


హెడ్‌కానిస్టేబుల్ సత్యంను అభినందిస్తున్న సీపీ

కరీంనగర్ క్రైం, మార్చి 23: హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బాడ్మింటన్ అకాడమీలో జరిగిన 16వ ఆల్‌ఇండియా పోలీస్‌మీట్‌లో కరీంనగర్ కమిషనరేట్‌లో కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మచ్చ సత్యం కాంస్య పతకం సాధించారు. 55 సంవత్సరాల విభాగంలో పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా సత్యంను శనివారం పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.

ఇసుక లారీ పట్టివేత

జమ్మికుంట రూరల్, మార్చి 23: జమ్మికుంట మండలం విలాసాగర్ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఆశోక్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

ఎలక్ట్రికల్ దుకాణం దగ్ధం

జగిత్యాలరూరల్, మార్చి 23: జగిత్యాల మండలంలోని ధరూర్ గ్రామంలో శ్రీరామ్ ఎలక్ట్రికల్, సానిటరీ దుకాణం షార్ట్‌సర్క్యూట్ సంభవించి దగ్ధమైంది. ధరూర్ గ్రామానికి చెందిన అజయ్ ధరూర్ గ్రామంలో ఎలక్ట్రికల్, సానిటరీ దుకాణం నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో దుకాణం మూసివేసి తన ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలోనే ప్రమాదశాత్తు దుకాణంలో షార్ట్‌సర్క్యూట్ సంభవించింది. దుకాణం యజమాని ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్‌ఇంజిన్ వచ్చి మంటలు ఆర్పివేశారు. దుకాణంలో సుమారు నాలుగు లక్షలల రూపాయలు నష్టపోయినట్టు బాధితుడు అజయ్ తెలిపారు. సంఘటనకు గల వివరాలను పోలీసులు సేకరించారు.

నృసింహుడి సన్నిధిలో భక్త జన సందడి



లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు, వేంకటేశ్వర స్వామి వారల సేవ ఊరేగింపులో పాల్గొన్న అతిథులు

ధర్మపురి, మార్చి 23: ధర్మపురి క్షేత్రంలో భక్త జనం సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల సంఖ్య శనివారం అధికమయ్యింది. ఉదయం నుంచే భక్తులు గోదావరిలో స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు, సేవా సంస్థ సభ్యులు క్యూలైన్లు వద్ద తాగునీటిని అందించారు. తొక్కిసలాట జరగకుండా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో సీఐ రాంనర్సింహరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడో రోజు ఆలయానికి రూ 6,99,038 ఆదాయం లభించింది. ఇందులో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 2,51,902 ప్రసాదాలు విక్రయించగా 3,66,900 లభించాయి. అలాగే అన్నదానం కోసం రూ. 80,236 భక్తులు, దాతలు విరాళాలు సమర్పించారు.

● వేంకటేశ్వరస్వామి వారల సేవ ఊరేగింపు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాత్రి వేంకటేశ్వర స్వామి వారల సేవలను అశ్వ వాహనంపై ఊరేగించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు లక్ష్మీనృసింహ స్వామి, అనుబంధ ఆలయాల్లో ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు, నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం పక్కాన ఆరు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య, నిత్యాన్న సత్రం కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు రవీందర్ పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 24 న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ పుష్కరిణిలో పాత నారసింహస్వామి తెప్పోత్సవం, డోలోత్సవం ఉంటుంది. శేషప్ప కళా వేదికపై రాత్రి నృత్య ప్రదర్శన, భక్తి సంగీత విభావరి, హరికథ కాలక్షేపం ఉంటుందని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు.

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్


కట్ల రాజశేఖర్

హుజూరాబాద్‌రూరల్, మార్చి 23: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కట్ల రాజశేఖర్ డాక్టరేట్ పట్టా సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఈశ్వరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓయూలో ప్రొఫెసర్ జె లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో 'ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్ మాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్ నికెల్ కాపర్ నానోఫెరైట్స్' అనే అంశంపై మీద పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనలో భాగంగా రాజశేఖర్ ప్రఖ్యాతమైన అంతర్జాతీయ స్థాయిలోని జర్నల్స్‌లోని నాలుగు పరిశోధన పత్రాలను ప్రచురించారు. రాజశేఖర్‌కు పీహెచ్‌డీ పట్టా ప్రధానం చేసినట్లు ఓయూ అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ సీపీ వర్ధని తెలిపారు. డాక్టరేట్ సాధించటంపై కళాశాల హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ వి రాజేశ్వర్‌రావు, డైరెక్టర్ కె శంకర్, కళాశాల సెక్రెటరీ సతీష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

మహాభీమ్ యాత్రను జయప్రదం చేయండి

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్

కరీంనగర్ టౌన్, మార్చి 23: డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న నగరంలో నిర్వహించనున్న బీమ్ యాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన బీమ్ యాత్ర కరపత్రాన్ని మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, నాయకులు కొమ్ముల కరుణాకర్, గసికంటి దీపక్, మాతంగి సుమిత్, ఆసంపల్లి వినయ్‌సాగర్, దాసరి సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

27న ఫిర్యాదుల స్వీకరణ : సీపీ

కరీంనగర్ క్రైం, మార్చి 23: పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని కంప్లైంట్ సెల్ ద్వారా ప్రతి సోమవారం స్వీకరించే ఫిర్యాదులను ఈ సోమవారం హోళీ సెలవు దినం కాబట్టి బుధవారం (27న) స్వీకరిస్తామని పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కమిషనరేట్ కేంద్రంలో ప్రతి రోజూ పని దినాలలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ప్రజలు సంప్రదించవచ్చని సీపీ తెలిపారు.

కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేయాలి

కరీంనగర్ అర్బన్, మార్చి 23: కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన, పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ అన్నారు. యువజన కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కాంగ్రెస్ పార్టీ గడ్డు కాలాన్ని ఎదుర్కొందన్నారు. ఆ సమయంలో కార్యకర్తలే పార్టీ జెండా మోశారని గుర్తు చేశారు. భూ కబ్జాదారులు, మోసగాళ్లను పార్టీలో చేర్చుకోవద్దని అన్నారు. సమావేశంలో నాయకులు మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, రోళ్ల సతీష్, వసీం పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్, మార్చ్ 23: నగరంలో చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఆదివారం ఉదయం 9,గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగరంలో వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టూ, ఏడీఈలు, సాయినేని నరేందర్, సుధీర్ కుమార్ తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు, శివనగర్, రాంనగర్, మంకమ్మతోట, మార్కండేయనగర్, ప్రగతినగర్, సప్తగిరి కాలనీ, రాజీవ్‌పార్క్, హస్నాపూర్ క్వార్టర్, టెలీఫోన్ కాలనీ, బతుకమ్మకాలనీ, సప్తగిరి బైపాస్ ప్రాంతం, విద్యానగర్ ఆదిత్యనగర్, మామిడితోట ఏరియా, విజయ దుర్గా కాలనీ, ఎల్లమ్మ ఫీడర్, టవర్ ఫీడర్, గంజ్ ఫీడర్ ఉదయం 7గంటల నుంచి 10 గంటల వరకు ఆటోనగర్, పోచమ్మవాడ, డంప్ యార్డ్ ప్రాంతం, రాజీవ్‌చౌక్, రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రాంతం, భారత్ టాకీస్ రోడ్, మెహర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మెహర్‌నగర్, ఈఎస్ గార్డెన్ ప్రాంతం, ఎస్-సీసీ, కార్యాలయం వెనుక వైపు ప్రాంతం ఐబి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు పాత డిఐజి భవనం ప్రాంతం, ఐబి గెస్ట్ హౌస్ ప్రాంతం, సెవెన్ హిల్స్ సైడ్ ఏరియా, మానేర్ హోటల్ ప్రాంతంలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

తప్పిపోయిన బాలిక క్షేమం

● వెతికి అప్పగించిన టూటౌన్ పోలీసులు

కరీంనగర్ క్రైం, మార్చి 23: తల్లి వద్ద నుంచి తప్పిపోయిన బాలికను కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు వెదికి క్షేమంగా తల్లివద్దకు చేర్చిన ఘటన శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బస్తి జిల్లాకు చెందిన షేర్ అలీ అనే వ్యక్తి కరీంనగర్‌లో పెయింటింగ్ పని చేసుకుంటూ బొమ్మకల్‌లో భార్య, కూతురుతో నివాసం ఉంటున్నాడు. భార్యా, భర్తలిరువురు ఇటీవల గొడవపడగా, భార్య నూర్ తన కూతురితో సహా ఇంటిలో నుంచి వెళ్లిపోయి మాతా శిశు ఆసుపత్రిలో ఉంటుంది. శనివారం సాయంత్రం తల్లి నూర్ వద్ద నుంచి పాప అమీనా కతూన్ తప్పిపోయింది. నూర్ పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, రెండో టౌన్ సీఐ విజయకుమార్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆసుపత్రి దగ్గరలోనే బాలిక అమీనా కతూన్ తన తండ్రి షేర్ అలీతో ఉన్నట్లు గుర్తించి గుర్తించారు. తల్లిదండ్రులకు ఏసీపీ సమక్షంలో కౌన్సె లింగ్ నిర్వహించి, వారి కూతురును అప్పగించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు మానుకోవాలి

హుజూరాబాద్, మార్చి 23: తెలంగాణ ఉద్యమకారుడు, మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆవేశం స్టార్ అని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి చెక్కులు పంచారని అప్పుడు ప్రొటోకాల్ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఉద్యమకారులపై రాళ్లు రువ్విన చరిత్ర కౌశిక్‌రెడ్డిదని అన్నారు.

సైదాపూర్: ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి, కుటుంబ సభ్యులను ముందుపెట్టి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాజకీయ బ్రోకర్ అని కాంగ్రెస్ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులులు విమర్శించారు. శనివారం సైదాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీల క పాత్ర పోసించిన పొన్నం ప్రభాకర్ గురించి కౌశిక్‌రెడ్డి మాట్లాడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్, సీనియర్ నాయకుడు గుండారపు శ్రీని వాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపెల్లి కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

గంగాధర, మార్చి 23: అధికారంలోకి రావడానికి 420 హామీలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం గంగాధరలో ఆరు మండలాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఇన్‌చార్జి భూపతిరెడ్డి మాట్లాడుతూ డిల్లీ నుంచి గల్లీ దాకా అబద్దాలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ప్రతీకార్యకర్త తామె అభ్యర్థిగా భావించి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన స్వర్గం రవి



హుజూరాబాద్, మార్చి 23: హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు స్వర్గం రవి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ లేఖను మాజీ సీఎం కేసీఆర్‌కు శనివారం పంపించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వర్గం రవి అప్పటి మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పద్మశాలి సంఘం తరుపున నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేదలకు స్వర్గం రవి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, మార్చి 23: నగరంలోని ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ప్రభుత్వ పథకాలైన ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ డివిజన్ నాయకులకు పిలుపునిచ్చారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జిలు, నగర కమిటీతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, బూత్ స్థాయిలో చురుకైన ఐదుగురు సభ్యులకు అవకాశం కల్పించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశంలో కూడా ప్రజాపాలన వస్తుందని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఓటు బ్యాంక్‌గా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దన్న సింగ్, జీడి రమేష్, అస్తపురం రమేష్, కమ్రుద్దీన్, మామిడి సత్యనారాయణరెడ్డి, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, ఎండి చాంద్ పాషా పాల్గొన్నారు.

మోదీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి : మిల్కూరి

గణేశ్‌నగర్, మార్చ్ 23: మోదీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ చౌరస్తాలో సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్లకార్డులతో మోదీ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా, స్వచ్ఛందంగా పనిచేసే కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, ఐటీ, సిబిఐలను తమ జేబు సంస్థలుగా బీజేపీ ప్రభుత్వం వాడుకుంటోందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్టాల ఉల్లంఘన జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే డిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఝార్ఖండ్ సీఎం సోరన్ అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని విమర్శించారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంక్ అకౌంట్‌లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సృజన్‌కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, నాయకులు పైడిపల్లి రాజు, కే మల్లవ్వ, కే బుచ్చన్న, తిప్పారపు సురేష్, జి.తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలతో ఉద్యమిస్తాం


హుజూరాబాద్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

గణేశ్‌నగర్,మార్చ్ 23: భగత్‌సింగ్ ఆశయాలతో ఉద్యమిస్తామని యూఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్‌నగర్‌లో భగత్‌సింగ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు కుమార్ రంజిత్ సాయి నవీన్ పాల్గొన్నారు.

● కరీంనగర్‌రూరల్: తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 1వ డివిజన్ తీగలగుట్టపల్లిలో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు.

● భగత్‌నగర్: ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బ్రాహ్మణపల్లి యుగంధర్, చెంచుల మురళి, సదశివ, భాస్కర్, రాజు, మోహన్, జీవన్, సతీష్ పాల్గొన్నారు.

● ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, మామిడిపల్లి హేమంత్, కసిరెడ్డి సందీప్‌రెడ్డి, వినయ్ ఉన్నారు.

● ఆల్ ఇండియా యూత్ లీగ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్‌కుమార్, బద్రినేత, జనగాం రాజు పాల్గొన్నారు.

● హుజూరాబాద్: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, రాము, వేణుగోపాల్ ఉన్నారు.

● రామడుగు : మండలంలోని గోపాల్‌రావుపేట, గుండి, లక్ష్మీపూర్ గ్రామాల్లో శనివారం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌రాజ్‌గురు, షహీద్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ, సమన్వయకర్త, పాఖాల రాములుగౌడ్, సుధాకర్ ఉన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు హోలీ సంబరాలు

కరీంనగర్ కల్చరల్, మార్చి 24: నగరంలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు హోలీ సంబరాలు నిర్వహించారు. మెహర్‌నగర్ వింధ్యావ్యాలీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాశరావు, వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపల్ జి ప్రశాంత్ పాల్గొన్నారు. హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ జంగ సునీతామనోహరరెడ్డి పాల్గొన్నారు. కోతిరాంపూర్ అచీవర్స్ పాఠశాలలో డైరెక్టర్ సీహెచ్ వేంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పల్లవి పాల్గొన్నారు. మానేరు విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి పాల్గొన్నారు. ఉజ్వలపార్క్ సమీపంలోని ఐటి పార్క్ వద్ద పామెన్ కాప్ ఆధ్వర్యంలో మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో అలయన్స్ గవర్నర్, కౌన్సెలింగ్ సైకాలజిస్టు గాలిపెల్లి నాగేశ్వర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ట్రస్టు సభ్యుడు పరమేశ్వర్, హెచ్ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

కరీంనగర్ క్రైం, మార్చి 23: మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన 11 మంది వ్యక్తులను శనివారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా ముగ్గురు వాహనదారులకు 3 రోజుల జైలు శిక్ష, రూ. 6,500లు జరిమానా విధించారని కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరీంఉల్లాఖాన్ తెలిపారు. మిగతా 8 మందికి 15,500 రూపాయలు జరిమానాగా విధించినట్లు తెలిపారు.

సీఎంను కలిసిన జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు


సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా రెడ్డి సంఘం బాధ్యులు

కరీంనగర్ టౌన్/కరీంనగర్ రూరల్/వీణవంక, మార్చి 23: జిల్లాలో రెడ్డి కులస్తుల కోసం అనాథ వృద్దుల ఆశ్రమ నిర్మాణానికి భూమిని కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాలని ఆర్‌బీవీఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా బాధ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అలాగే రెడ్డి విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఎడ్ కళాశాలలో బాలికల వసతి గృహం అసంపూర్తిగా ఉందని, దాని నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండ గోపాల్‌రెడ్డి, కోశాధికారి కాసర్ల మధూకర్‌రెడ్డి, ఉపాధ్యక్షు డు గన్ను మహేశ్వర్‌రెడ్డి (మహేందర్), రేకులపల్లి రవీందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, సంయుక్తకార్యదర్శులు దారం జగన్నాథరెడ్డి, ద్యావ భాస్కర్‌రెడ్డి, దాసరి రాంరెడ్డి, కార్యవర్గసభ్యులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు చొక్కారెడ్డి, న్యాలకొండ ప్రసన్నరెడ్డి, రావుల కిరణ్‌రెడ్డి, నల్లకొండల్‌రెడ్డి, పెద్దిలక్ష్మి మల్లారెడ్డి, చింతిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి


కందుగులలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో అధికారులు

హుజూరాబాద్‌రూరల్, మార్చి 23: చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించేలా తల్లులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో తిరుమల సూచించారు. మండలంలోని కందుగుల గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ పక్వాడ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో తిరుమల మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. గర్భిణులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఇరుసం నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు రాధా, పద్మ, రజిత, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

గంగాధర: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శనివారం గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి, తాడిజెర్రి గ్రామాల్లో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు శోభ, కాంతమ్మ, చిలుకమ్మ, శంకరమ్మ, తల్లులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని కొండపల్కలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు జరిగింది. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై తల్లులకు వివరించారు. అనంతరం సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. సీడీపీవో సబిత, ఏసీడీపీవో అరవింద, సూపర్‌వైజర్లు, వెంకటలక్ష్మీ, అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం శనివారం జరిగింది. తల్లులకు, గర్భిణులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీవో సౌందర్య, ప్రశాంతి, సుధారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

తిమ్మాపూర్, మార్చి 23: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీవో విజయ్ కుమార్ అధ్యక్షతన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీవో శ్రీధర్ హాజరయ్యారు. ఈ సామాజిక తనిఖీ బృందం 1.4.2022 నుంచి 31.3.2023 వరకు జరిగిన 3.26కోట్ల రూపాయల పనులపై తనిఖీలు చేశారు. ఈ తనిఖిలో డీఆర్‌డీవో 7,833 రూపాయల రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో సంధ్యారాణి, విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, అంబుడ్స్‌మన్ లక్ష్మీనారాయణ, తిమ్మాపూర్ ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో కిరణ్‌కుమార్, ఇంచార్జ్ ఏపీవో రాజు, సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్‌పర్సన్ తిరుపతి, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, సమాజిక తనిఖి డిఆర్‌పిలు పాల్గొన్నారు.

సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధి

సైదాపూర్, మార్చి 23: సంఘ సభ్యుల సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బిల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం సంఘం ఆవరణలో సహకార సంఘం మహాసభ జరిగింది. సమావేశంలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ పాలక వర్గం ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నదన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీలు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గుండేటి శ్రీనివాస్, సీఈవో చెర్మెల మల్లారెడ్డి, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో డోలోత్సవం

రామడుగు, మార్చి 23; మండలంలోని వెలిచాలలో జరుగుతున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం డోలోత్సవం జరిగింది. నిత్యహోమ బలిహరణ, కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీర్ల సరోజన, ప్రభాకర్‌రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

సైదాపూర్, మార్చి 23: మండలంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్ అన్నారు. శనివారం సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడద్దన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోబాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై జన్ను ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: పార్లమెంటు ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై బండి రాజేశ్ హెచ్చరించారు. మండలంలోని నవాబుపేటలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయా పార్టీల నాయకులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్లను స్వచ్ఛందంగా తొలగించాం

శంకరపట్నం, మార్చి 23: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మెయిన్ లైన్ కింద ప్రమాదకరంగా ఉన్న చెట్లను, కొమ్మలను తామే స్వచ్ఛందంగా తొలగించామని ఆముదాలపల్లి గ్రామస్థులు శనివారం కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డికి తెలిపారు. ఫిబ్రవరి 16న మొలంగూర్ నుంచి వీణవంకకు వెళ్లే దారిలో ఆముదాలపల్లి శివారులో విద్యుత్ లైన్ కింద ఉన్న హరితహారంలో నాటిన చెట్లను తొల గించారు. ఇటీవల డీపీవో నరికిన చెట్లను గమనించారు. చెట్ల తొలగింపుపై పంచాయతీ కార్యదర్శి హరీష్‌పై డీపీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సంబంధిత విద్యుత్ అధికారులపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆముదాలపల్లి వాసులు ప్రమాదకరంగా ఉన్న చెట్లను తామే తొలగించామని ఎస్ఐకి తెలిపారు.

చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా మారుస్తాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, మార్చి 23: చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మారుస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేటలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం రాత్రి వార్షికోత్సవం జరిగింది. ఈ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు

కరీంనగర్ టౌన్, మార్చి 23: ఆస్తిపన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ అమలులో ఉన్నందున నగర ప్రజల సౌకర్యార్థం ఆది, సోమవారాలు సెలవు రోజులు అయినప్పటికీ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లలో ఆస్తిపన్నులు స్వీకరిస్తామని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

రేపు 131వ ఎన్నీల ముచ్చట్లు

కరీంనగర్ కల్చరల్, మార్చి 24: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో 131వ ఎన్నీల ముచ్చట్ల సాహిత్య కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు రైతు కవి, రచయిత పెంచాల రంగారావు గ్రామం గట్టుదుద్దెనపల్లి తోట, మానకొండూరు మండలంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు సీవి కుమార్, శంకరయ్య తెలిపారు.

వేంకటేశ్వరాలయ హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, మార్చి 24: నగరంలోని మంకమ్మతోట వేంకటేశ్వరాలయ హుండీలను శనివారం లెక్కించారు. 6 నెలలకు 1,50,718 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈఓ ఎన్ శ్రీనివాస్ తెలిపారు.

సహజ హోలి రంగుల తయారీపై వర్క్‌షాప్

గణేశ్‌నగర్,మార్చ్ 23: హోలీ రోజు సహజసిద్ధ రంగులనే ఉపయోగించాలని ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణ అన్నారు. ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం రంగుల తయారీపై కార్యశాల నిర్వహించారు.

నియామకం

సుభాష్‌నగర్, మార్చి 23: తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జిల్లా కేంద్రానికి చెందిన సింగిరాల వెంకటస్వామి నియమితులయ్యారు.

ఎస్సెస్సీ స్పాట్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

కరీంనగర్ టౌన్, మార్చి 24: ఎస్సెస్సీ జవాబు పత్రాల మూల్యాంకణ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని టిఆర్‌టిఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షుడు ఖాజా మంజూరు అలీ, ప్రధాన కార్యదర్శి అశోక్‌రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయాకర్ డీఈవోకు వినతిపత్రం సమర్పించారు.

పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్,మార్చ్ 23 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించనున్న బిపీఎడ్,1,3, సెమిస్టర్ల పరీక్షలు ఈనెల 30 నుంచి ఏప్రిల్ పదవ తేదీ వరకు జరగనున్నట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. బీఫార్మసీ(సిబిసిఎస్) రెగ్యులర్ అండ్ సప్లమెంటరీ, 7వ సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి జరగనున్నట్లు తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

కరీంనగర్ టౌన్, మార్చి 232: యువత సోషల్ మీడియా, మత్తుపదార్థాలకు బానిస కావద్దని ఛైల్డ్‌లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ అన్నారు. శనివారం కరీంనగర్ బ్యాంకు కాలనీలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పొందుతున్న యువతకు అవగాహన కల్పించారు.

58వ సారి రక్తదానం

సుభాష్‌నగర్, మార్చి 23: ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి 58వ సారి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. తన మనవడి జన్మదినం సందర్భంగా ఆయన స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకువచ్చారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

కరీంనగర్ క్రైం, మార్చి 23 : కరీంనగర్‌లోని దోబివాడకు చెందిన కాలిదాసు రామకృష్ణ(45) ఈ నెల 12 నుంచి కనపడకుండా అదృశ్యమయ్యాడని అతని భార్య ఫిర్యాదు చేసిందని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. రామకృష్ణకు మతిస్థిమితం లేక చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు.

వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

సుభాష్‌నగర్: కొత్తపల్లి మండల కేంద్రంలోని సచ్చిదానంద ఆశ్రమం సమీపంలోగల చిన్నగుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ భూనీళా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు దేశాలయ ట్రస్టు కమిటీ బాధ్యులు తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఈ నెల 24 నుంచి 27 వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజభాస్కర్‌రెడ్డి, నరహరి నారాయణరెడ్డి, జనార్థన్‌రెడ్డి, డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, కెప్టెన్ మధుసూదన్‌రెడ్డి, బండ కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మానకొండూర్, మార్చి 23: మండలంలోని గట్టుదుద్దెనపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన రామకృష్ణ, సుమన్ అనే యువకులు కరీంనగర్‌లోని ఓ షోరూంలో పనిచేస్తున్నారు. శనివారం పని ముగించుకొని మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా గట్టుదుద్దెనపల్లి వద్ద కారు ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా రాజరాజేశ్వర స్వామి కల్యాణం

తిమ్మాపూర్, మార్చి 23: మొగిళిపాలెం గ్రామంలో గల లక్ష్మీచెన్నకేశవస్వామి, రాజరాజేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాజరాజేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుంచి జాజాల మోహన్‌రావు దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలను తీసుకువచ్చి అందజేయడం అనవాయితీగా సాగుతోంది. అర్చకులు చంద్రమోహన్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. మాజీ సర్పంచ్ మోరపల్లి సుస్మితరమణారెడ్డి, ఎంపీటీసీ తిలక్‌ప్రియఅశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

● సంక్షిప్త సమాచారం..

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలో ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. టీబీ నిర్మూలించాలని నినాదాలు చేశారు.

- హుజూరాబాద్ మున్సిపాలిటీ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు జరిగింది. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

హుజూరాబాద్‌రూరల్: ఆయా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన మాజీ సర్పంచులకు ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయని, వాటిని వెంటనే క్లియరెన్స్ చేయాలని శాలపల్లి ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీణ్‌కుమార్ కోరారు.

- పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 26న సామాజిక తనిఖీ కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు జరగనున్నట్లు ఎంపీడీవో తూర్పాటి సునీత తెలిపారు.

- మండలంలోని సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ హనుమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా స్వామివారు యాగశాల ప్రవేశం చేశారు.

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన పొనగంటి లక్ష్మి, దూలం శ్యామ్ కటుంబ సభ్యులకు అతిథి డెవలపర్స్ ఛైర్మన్ కొమ్మిడి రాకేష్ 50 కేజీల బియ్యాన్ని అందించారు.